# కర్నూలు । నంద్యాల వార్త





8 ఆగస్టు , 2022 సోమవారం పేజీలు 4


## భక్తుల రద్దితో శ్రీశైలక్షేత్రం..



**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు07,ప్రభాతవార్త :** అష్టదశ జ్యోతిర్లింగక్షేత్రమైన శ్రీశైలం మహా పుణ్యక్షేత్రం భక్తుల రద్దితో కళకళలాడుతుంది. ఈక్రమంలోనే శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు తలనీలాలు సమర్పిస్తు తదుపరి శ్రీస్వామి అమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు.కాగా మల్లన్న దర్శనా బాగ్యం కోరకు భక్తుల సంఖ్యా పెరగడంతో అలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి. ఈక్రమంలోనే దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అదికారులు ఎటువంటి ఇబ్బందుల తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు. అదే విధంగా భక్తుల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న అదికారుల నుండి ఎప్పటికప్పుడు సమాచారం అడిగితెలుసుకుంటున్నారు.కాగా భక్తుల రద్దితో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి. అదే విధంగా వరుణ దేవున్ని సైతం తమ దైవంగా బావిస్తూ మల్లన్న దర్శనం చెసుకుంటు భక్తులు పనితులౌవుతున్నారు.

## సచివాలయం ముందు ఇలా..
# గ్రామంలో ఇంకెలా..?

**ఆదోని రూరల్,ఆగస్టు 7,ప్రభాతవార్త**

సచివాలయం ముందే పారిశుద్ధ్యం కుప్పలు తెప్పలుగా ఉంటే గ్రామంలో పారిశుద్ధ్యం ఏ స్థాయిలో ఉంటుందని గ్రామస్తులు వాపోతున్నారు. దీన్నిబట్టి చూస్తే మండల పరిధిలోని ఇస్వి గ్రామంలో పారిశుద్ధ్య పనులు ఏమాత్రం చేసిఉంటారో అర్థమవుతుంది. దేశంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ మన ఇళ్లు మన శుభ్రత అనే ప్రభుత్వ కార్యక్రమాల ద్వార ఒకవైపు ప్రజలకు అవగాహన కల్పిస్తూ మన చుట్టుపక్కల మనం శుభ్రంగా ఉంచుకోవాలని వేలకువేలు ఖర్చు చేసి అవగాహన కల్పిస్తూ ఉంటే ఈ గ్రామంలో అధికారులకు మాత్రం అవేవీ పట్టనట్లు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనేవిధంగా పారిశుద్ధ్యం దర్శనమిస్తుంది. అధికారులు రోజు సచివాలయానికి వస్తూ పోతూ ఉంటారు కానీ దీనిని పట్టించుకోకపోవడం సిగ్గుచేటని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మొహరం పండుగను దృష్టిలో ఉంచుకుని గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేయించాల్సి ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.



**జిల్లాలో కొన్నినియోజకవరాలకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఒకానోకదశలో ఆ నియోజకవర్గాలు టిడిపి పార్టీకి కంచుకోటలా ఉండేది. ప్రస్తుతం పార్టీ కార్యకర్తల పరిస్థితి దిక్కులేని నావాగా మారిందని కార్యకర్తలు వాపోతున్నారు. అధికార పార్టీ నాయకుల వత్తిళ్లు, కేసులు ఎక్కువ అవడంతో ప్రశ్నించేవారిపై దాడులు అధికమవడంతో రెండవ క్యాడర్ కార్యకర్తలు ముందుకురాని పరిస్థితి నెలకొంది..**

జిల్లాలో శ్రీశైలం, నందికోట్కూరు, డోన్, ఆళ్లగడ్డ, పాణ్యం నియోజకవర్గాల పరిధిలో టిడిపి పరిస్థితి కొంత వెనకబడి కార్యకర్తలను పట్టించుకోకపోవడంతో వారు అవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో టిడిపి పార్టీకి గ్రామ కమిటీలను, మండలస్థాయి కమిటీలను, జిల్లాస్థాయి కమిటీలను, తెలుగు యువత కమిటీలను, బూత్ కమిటీలను పకడ్భందిగా నిర్వహించిన దాఖలాలు లేవు. కొన్ని నియోజకవర్గాల్లో మాత్రం తూతుమంత్రంగా చేపట్టారు. శ్రీశైలం నియోజకవర్గంలో పరిస్థితి మరి అధ్వానంగా తయారైంది. బండిఆత్మకూరు, మహానంది, వెలుగోడు, శ్రీశైలం, ఆత్మకూరు మండలాల్లో కార్యకర్తలు ఒకానోకదశలో సై అంటే సై అనే పరిస్థితి ఉండేది. ప్రస్తుతం టిడిపి అదిష్టానం ఇచ్చిన బాదుడే బాదుడు కార్యక్రమాన్ని కూడ ఈ నియోజకవర్గంలో నామకవాస్తు కార్యక్రమంగా చేశారు. ఆ నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలకు కొదవలేదు. శ్రీశైలం నియోజకవర్గంలో టిడిపికి నాయకత్వ లోపం కొట్టోచ్చినట్లుగా ఉంది. ఓ పక్క మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, మరోపక్క ఏరాసు ప్రతాపరెడ్డి శ్రీశైలం టిక్కెట్ కోసం తీవ్రంగా పోటీపడుతున్నారు. ఈపోటీ విషయంలో అదిషానం తొందరగా ఓ నిర్ణయం తీసుకుంటే పార్టీకి పూర్వవైభవం తెచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి.



- నాలుగు నియోజకవర్గాల్లో అందోళనకరం
- ఆ పార్టీ కార్యకర్తలకు దిక్కెవరు..?
- దిక్కులేని నావాలా టిడిపి పార్టీ..!
- భరోసా దక్కక అందోళన చెందుతున్న కార్యకర్తలు



**నంద్యాల, ప్రభాతవార్త :**



### జిల్లాలో టీడీపీ పరిస్థితి..

• వివరాలు 2లో

# ఆందోళనకరం..!



## వ్యవసాయ అధికారి ఉన్నట్టా.. లేనట్టా..?

- రైతు పక్షపాతి ప్రభుత్వమని వైసిపి డొల్ల కబుర్లు..
- కార్యాలయంలో దర్శనమిస్తున్న ఖాళీ కుర్చీలు
- మండలంలో ఉన్న ఎరువుల దుకాణాలు తనిఖీలు లేవు
- ప్రజలు మోసపోతున్నా పట్టించుకోని అధికారులు..
- అసలు మండలానికి వ్యవసాయ అధికారి ఉన్నాడా..?
- ఉంటే విధులకు ఎందుకు రావడం లేదు..?
- వ్యవసాయ అధికారి లేకుండా ఈ క్రాప్ సాధ్యమేనా..?



**చిప్పగిరి ఆగస్టు 7,ప్రభాతవార్త**

వైసీపి ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వం అని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి సభలో చెబుతున్నారు. అయినప్పటికీ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సొంత మండలంలో వ్యవసాయాధికారి లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తున్న విషయం. ఈ ప్రభుత్వం రైతుల పట్ల ఎంత శ్రద్ధ చూపుతుందో ఇట్టే అర్థమవుతుంది. రాష్ట్రం మొత్తం వర్షాలు అధికంగా కురవడంతో రైతులకు ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. రైతులు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు కొనుగోలు కోసం మరియు రైతులు తమ సమస్యలపై మండల వ్యవసాయ కార్యాలయానికి వెళ్లగా అక్కడ ఖాళీ కుర్చీలు దర్శనం ఇస్తున్నారు. అదేవిధంగా మండలంలో ఉన్న ఎరువుల దుకాణాల తనిఖీలు లేకపోవడంతో రైతులు మోసపోయే అవకాశం ఉంది. ఎరువుల దుకాణదారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలు వసూలు చేస్తున్నా ఎవ్వరు అడిగేవారు లేరని రైతులు వాపోతున్నారు. మండలంలో వ్యవసాయాధికారి లేకపోతే గ్రామాల్లో ఏర్పాటు చేసిన రైతుభరోసా కేంద్రాల్లో పనిచేసే అగ్రికల్చర్ అసిస్టెంట్స్‌కు ఏ సమాచారం అందుతుందని రైతులు భాదపడుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఈ క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని వ్యవసాయాధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఇటువంటి సమయంలో మండలంలో వ్యవసాయాధికారి లేకపోతే రైతుల పరిస్థితి వర్ణణాతీతం. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి చిప్పగిరి మండలానికి వ్యవసాయాధికారిని నియమించి తమ సమస్యలు తీర్చాలని రైతులు కోరుతున్నారు.

## వెలుగోడులో భారీ వర్షం..
## ప్రజలు ఇళ్ళకే పరిమితం

**వెలుగోడు, ఆగష్టు 7,ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన వెలుగోడులలో ఆదివారం ఉదయం నుండి కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలన్ని జలమయం అయ్యాయి. అలాగే పట్టణంలోని ప్రధాన రహాదారులపై నీరు నదిలా ప్రవహించింది. దీంతో ప్రజలు ఇళ్ళకే పరిమితమయ్యారు. ఈ ఏడాది కురిసిన వర్షాలలో ఇదే పెద్ద వర్షమని ప్రజలు చర్చించుకుంటున్నారు.



# దాయాదుల మధ్య ఘర్షణ

**- ఒకరు మృతి పలువురికి గాయాలు**



**అకుమల్ల(కోవెలకుంట్ల),అగస్టు7, ప్రభాతవార్తః**

ఫ్యాక్షన్ బూతం అంతం అయిన కూడా గ్రామీన ప్రాంతాల్లో ఘర్షణలు నిత్యకృత్యం అయ్యాయి. చిన్న చిన్న వివాదాలే పద్దెవి కావడంతో ఏకంగా హత్యలు చేసుకునే స్థాయికి చేరుకుంటున్నాయి. అలాంటిదే అకుమల్లలో చోటు చేసుకుంది. ఓ వ్యక్తిని హత్య చేసిన సంఘటన శనివారమ రాత్రి ప్రొద్దు పోయిన పిదప జరిగింది. వివరాలోకి వెల్లితే సంజామల మండలంలోని అకుమల్ల గ్రామంలో ఎస్సి కాలనీలోనే దాయా దుల మద్య చాలా కాలం నుండి ఇంటి వద్ద స్థలంల వివాదము జరుగుతుంది ఇది చిలికి చిలికి గాలివానగ మారినట్లు శనివారము సాయంత్రము నుండి వివాదము అదికమైంది. అందులో బాగాం దేవపుత్రుడు అనే వ్యకిత్గవారి దాయాదుల మద్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈఘర్సణలో దేవపుత్రుడు మృతి చెందగా మహిళలకు తీవ్ర గాయాలు అయ్యాయి. డియస్‌పి వెంకటరామయ్య తెలిపిన వివరాల మేరకు దేవపుత్రుడు అతిని సమీప బందవులు రాజన్నలకు గత కొంత కాలం ఇంటి వద్ద ఉన్న స్థలంవిషయంలో గొడవలు జరుగుతున్నాయి. అయితే ఉన్న పలంగా శనివారము రాత్రిమరొక మారు ఘర్షణ చోటు చేసుకుంది.దీనితో ఒకరి నొరకు తోచుకుంటు ఘర్షణ పడ్డారని చెప్పారు. అనంతరము ఒకరిపై మరొకరు సంజామల పోలీసుల స్టేషన్‌లో పిర్యాదులు



చేసుకున్నారని చెప్పారు.అనంతరము రాత్రి చాలా ప్రొద్దు పోయిన పిదప తిరిగి ఘర్సణ పడ్డారని చెప్పారు. ఈ ఘర్షణలో దేవపుత్రుడిపై,రాజన్న ఓబులేసు,తానిస్ సంపత్, స్టీఫన్‌లు కర్రలతో కత్తులతో దాడి చేశారని చెప్పారు.ఈ దాడిలో దేవపు త్రుడు(35) అక్కడిక్కడే మృతి చెందగా అతని బార్యఅరుణకుమారి, కుమారుడు సామ్సన్ వంశీ, చెల్లెలు జయమ్మకు తీవ్రగా యలు అయ్యాయని చెప్పారు.వీరికి కోవెలకుంట్ల ప్రభుత్వం అసుపత్రి తరలించామని చెప్పారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు డియస్‌పి చెప్పారు.

## దేశ సమైక్యతను..
## ప్రతిఒక్కరు చాటాలి

**నంద్యాల క్రైం, ఆగష్టు 7, ప్రభాతవార్తః**

దేశ సమైక్యతను చాటేందుకు ప్రతిఒక్కరు ఇంటిపై మువ్వెన్నల జాతీయ జెండాను రెపరెపలాడేలా చేయాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, అర్డీఓ శ్రీనివాసులు, డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డిలు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరంలో ఎందరో మహానుభావులు వీరమరణం పొంది తత్‌ఫలితమే మూడురంగుల ముచ్చటైన జాతీయజెండా అని పేర్కొన్నారు. ఆదివారం 75వ అజాదికా అమృత్ మహోత్సవం సందర్భంగా పట్టణంలోని మార్కెట్‌యార్డు నుంచి గాంధీచౌక్ వరకు భారీ ఎత్తున విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. 300 అడుగుల భారీ జాతీయ జెండాతో ఫ్లాగ్‌మార్చ్ చేశారు. ఈకార్యక్రమంలో తహాశీల్దార్ శ్రీనివాసులు, డిటి యుగందర్‌రెడ్డి, ఎంఇ బ్రహ్మనాయక్, ఎస్‌హెచ్‌ఓలు ఆదినారాయణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పులి శేఖర్, రమణ, నరేష్ బాబు,వాక మురళీమోహన్‌రావు, సూర్యమౌళి, ఎస్ఐలు, ఎఎస్ఐలు దేవేంద్రకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



# మల్లన్న చెంత గంగమ్మ పరవళ్లు..

**3 రెడియల్ క్రస్ట్‌గేట్లతో కోనసాగుతున్న నీటివిడుదల**

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు07,ప్రభాతవార్త :**

శ్రీశైలం మల్లన్న చెంత గంగమ్మ పరవళ్లు త్రోక్కుతుంది.పాల నురుగల జలదారలతో డ్యాం నుండి రివ్వున ఎగసిపడుతు సందర్శకులను పులకింపజేస్తుంది.అదే విధంగా శ్రీశైలం జలశయంకు పరుగుపరుగునా కృష్ణమ్మ సందడి చేసుకుంటూ వాగులు వంకలను సైతం ఒక్కటిగా కలుపుకుంటూ వడివడిగా సాగి వస్తుంది.ఎగువ నుండి తరలివస్తున్న జల ఉధృతితోశ్రీశైలం డ్యాం తోనికిసులాడుతుంది. ఈక్రమంలోనే రిజర్వయర్ వద్ద కృష్ణమ్మ జల్లులతో సందడి చేస్తుండడంతో యాత్రికుల రద్ది పెరుగుతుంది.ఈ నేపథ్యాంలోనే ఎగువ ఉన్నా జలశయాల నుండి వచ్చిచేరుతున్న నీటిని జలవనరులశాఖ అదికారులు అంచనాలు వేస్తు అప్రమత్తంగా ఉన్నారు.ఈక్రమంలోనే జలశయం క్రస్ట్‌గేట్ల సంఖ్యాను పెంచుతూ,తగ్గిస్తు గరిష్టస్థాయి నీటినిల్వలను మొయింటినేన్స్ చేస్తున్నారు.అదే విధంగా శనివారం రాత్రి క్రస్ట్‌గేట్లను మూసివేసిన జలశయం అదికారులు తిరిగి నీటి ప్రవాహ వేగం పెరగడంతో ఆదివారం ఉధయం మరోమారు 3 రెడియల్ క్రస్ట్‌గేట్లను తేరచి దిగువ సాగర్‌కు నీటిని విడుదల చేయడం జరుగుతుంది.ఈ నేపథ్యాంలోనే శ్రీశైలం 3 రెడియల్ క్రస్ట్‌గేట్లను ఒకోక్కటి 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి స్పిల్‌వే గుండా 83,673 క్యూసేక్కుల నీరు సాగిపోతుంది.కాగా వరద నీరు అత్యదిక క్యూసేక్కులు చేరడంతో డ్యాం జలకళను సంతరించుకుంది.



ఈక్రమంలోనే శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్లను మూసివేసి కేవలం విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 41,389 క్యూసేక్కుల నీరు,సుంకేసుల నుండి 50,904 క్యూసేక్కుల నీరు, మొత్తం 92,293 క్యూసేక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది.కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది.ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్ ఆదివారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884.60 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 213.4011 టియంసిలుగా నమొదు అయింది.అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రాం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్–కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 31,658 క్యూసేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.

## టిడిపి పార్టీ నుండి..
# వైసిపిలో చేరిక..

**- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం**

**మంత్రాలయం,ఆగష్టు 7,ప్రభాతవార్త:**

కౌతాళం మండలం కాత్రికి గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ వెంకప్పతాత ఆధ్వర్యంలో గ్రామ టిడిపి నాయకులైన మరియప్ప, బసప్ప, సిద్దప్ప, నాగేష్ ,బసయ్య, మారెప్ప, రామలింగ, నరసింహ, వెంకటేష్, శివరాజు, వీరేష్‌గౌడ్ తదితర 20 కుటుంబాలు టిడిపి పార్టీనుండి వైసిపిపార్టీలోకి ఆదివారం చేరారు. రాంపురంలోని ఎంఎల్‌ఏ స్వగృహంలో ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి వీరికి వైసిపి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి వైసిపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన కార్యకర్తలకు మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



## వ్యక్తిపై పెట్రోల్ పోసి దాడి..

**ఆస్పరి,ఆగష్టు 7,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కారుమంచి గ్రామంలో మొహరం పండుగ సందర్భంగా చిన్నసెరిగేసులో వ్యక్తిపై పెట్రోల్ పోసి దాడి చేసిన సంఘటన ఆదివారం చోటు చేసుకున్నట్లు ఆస్పరి ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. కారుమంచి గ్రామంలో చిన్నసెరిగేసులో భాగంగా కాగడాలు పట్టుకుని చాకలి వీరభద్రి,శంకరయ్యులు వెళుతుండగా అదే గ్రామానికి చెందిన శివ పెట్రోల్ వేయడంతో వీరభద్రకు కాలితలకు, మెడకు తీవ్రంగా గాయాల య్యాయి. అదేవిధంగా శంకర్‌కు కాలడంతో వీరద్దరిని చికిత్స నిమిత్తం కర్నూలుకు



తరలించారు. ఈ మేరకు వీరభద్రి తమ్ముడు వీరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శివపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న పీర్లపండుగలో ఘర్షణలకు పాల్పడితే ఎటువంటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. మొహరం పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

# జిల్లాలో టిడిపి పరిస్థితి అందోళనకరం

(మొదటి పేజీ తరువాయి)

నందికొట్కూరు నియోజకవర్గంలో ఎస్సీ రిజర్వుడు కావడంతో వైసీపీ పార్టీలో స్థానిక ఎమ్మెల్యే ఆర్థర్‌కు రా ష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డికి పొసగని విషయం రాష్ట్రవ్యాప్తంగా తెలుసు. ఈసందర్భంగా టిడిపి పార్టీని నడిపించే మాజీ ఎంపి అభ్యర్థి మాండ్ల శివానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జీ గౌరు వెంకటరెడ్డిలు కార్యకర్తలకు భరోసా ఇస్తున్నా అక్కడ టిడిపి అభ్యర్థి ఏవరనే అంశంపై ఇప్పటి వరకు తేలకపోవడం ఆ నియోజకవర్గంలో కార్యకర్తలో కొంత నిరుత్సాహం ఏర్పడింది. డోన్ నియోజకవర్గంలో మంత్రి బుగ్గన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కొన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నా ఇటీవల గడప గడప కార్యక్రమంలో ఓ మహిళ మంత్రిని నిలదీయడంతో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగింది. నియోజక ఇన్‌చార్జీగా కెఇ వర్గాన్ని కాదని ధర్మవరం సుబ్బారెడ్డిని, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియమించారు. దీంతో కెఇ వర్గం బయటకు మద్దతు ప్రకటిస్తున్నా లోలోపల కార్యకర్తలు అయిష్టంగానే ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాణ్యం నియోజకవర్గంలో టిడిపిని నడిపించే నాయకుడే లేకపోవడం విశేషం. గతంలో ఈ నియోజకవర్గంలో టిడిపి పారీట తరుపున ఏరాసు ప్రతాపరెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైన సంగతి విధితమే. కార్యకర్తలు అధికంగా ఉన్న ఈనియోజకవర్గంలో ఏ నాయకుడు పట్టించుకోకపోవడం టిడిపి పార్టీకి తీరని నష్టంగా ఉంది. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో టిడిపి మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ నాయకత్వం వహిస్తుంది. గత రెండు సంవత్సరాలుగా స్థబ్దతగా ఉన్న ఆమె ఈమధ్య పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొంటుంది. అయితే భూమా కుటుంబంలో ఉన్న విభేదాల మూలంగా భూమా కిశోర్‌రెడ్డి బిజెపిలో ఉండడం అస్తుల గొడవల్లో వారి కుటుంబం ఉండడం కొంత ముందుకురాని పరిస్థితి ఉంది. ఐక్యమత్యంతో భూమా కుటుంబం ఉంటే టిడిపికి గెలుపు సులభతరం అవుతుంది. బనగానపల్లె నియోజకవర్గంలో వైసీపీ పార్టీని ధైర్యంగా ఎదుర్కొంటూ కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపుతూ ప్రతిరోజు ఏదోఒక గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహిస్తు కార్యకర్తలు అండగా ఉన్న మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి అదిష్టానం దృష్టిలో ఉన్నారు. నంద్యాల నియోజకవర్గంలో కూడ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి నియోజకవర్గంలో ప్రతికార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారు. బాదుడే బాదుడు కార్యక్రమంతో పాటు ఏదైనా సమస్యలు వస్తే స్పందించి తహాశీల్దార్ కార్యాలయం వద్ద ప్రభుత్వాసుపత్రుల వద్ల కార్యకర్తలను వెంటబెట్టుకొని ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తు కార్యకర్తల మనస్సులను దోచుకున్నారు. టిడిపి పార్టీ అదిష్టానం టిక్కెట్ విషయంలో నాలుగు స్థంబాల ఆటలో ఏవరికి దక్కుతుందోనని కార్యకర్తలు అందోళన చెందుతున్నారు. అయితే రాష్ట్ర పార్టీ అధ్యక్షులు అచ్చంనాయుడు ఇటీవల ఓ ప్రకటన చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏవరైతే ఉంటారో వారికే ఎమ్మెల్యే టిక్కెట్ ఇస్తామని ప్రకటించారు. దీంతో భూమాకు చెందిన కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేసు _న్నారు. టిడిపి పరిస్థితి కొంత అందోళనకరంగా ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. అధిష్టానం జోక్యం చేసుకొని సరిదిద్దితే ఫలితాలు అశాజనకంగా ఉంటాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## హిందూ,ముస్లింలకు ప్రతీకగా మొహరం

– మొలగవల్లిలో గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకున్న జగ్గాపులి ఆట



**ఆలూరు,ఆగస్టు 7,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలో హిందూ,ముస్లింలు ఐక్యంగా జరుపుకునే మొహరం వేడుకల సందర్బంగా చిన్నసెరిగేసు మరుసటిరోజు జగ్గాపులి ఆట గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది. గ్రామంలో వంశపారంపర్యంగా గొల్ల కులస్తులైన జగ్గాపులి కర్రెన్న వంశస్తులు పీర్ల దేవుళ్ల మొక్కు కోసం ప్రతిఏటా పులి ఆట ఆడుతూ ఇప్పటికీ సంప్రదాయాన్ని కొన్నేళ్ల నుండి కొనసాగిస్తున్నారు. పులిని బంధించడానికి ఐదుగురు మేకల వేషంలో వల పట్టుకుని వాళ్ల మొక్కు కోసం వేషం ధరిస్తారు. ఇలా పెద్దమసీదు,చిన్నమసీదు,డిక్కీ మసీదు దగ్గర ఉదయం నుండే ఆటలాడుతూ తమ భక్తిని చాటుకుంటున్నారు. అయితే పులిఆట రోజు ఆయనకు కనుచూపు మేర గ్రామస్తులు ఎవ్వరు కూడ పాదరక్షలు ధరించరు. ఇలా ఏన్నో వందల ఏళ్ల నుండి ఈ ఆచారం ఆనవాయితీగా ఈ జగ్గాపులి ఆట ఆడుతూ గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నారు. మూడురోజుల పాటు కేవలం పాలను మాత్రమే ఆహారంగా తీసుకుంటూ పీర్లదేవుళ్లు వేటకు వెళ్లేరోజు వారితో పాటు ముగింపు పలుకుతారు. ఆదివారం కర్రెన్న వంశస్తులు ప్రతి ఏట లాగే ప్రస్తుతం వారి వారస్తులు లక్ష్మన్న కుమారుడు రామచంద్ర గత మూడేళ్లుగా ఆడుతూ పీర్ల దేవుళ్లకు తమ భక్తిని చాటుకుంటున్నారు. ఒక్కరోజులో 10వేలకు పైగా జనాభా ఉన్న గ్రామంలో ప్రతివీధికి తిరుగుతూ భక్తుల కానుకలు అందుకుంటున్నారు. ఈ ఆటలు చూడడానికి గ్రామంలోని మహిళలు,చిన్నారులు పెద్దసంఖ్యలో తరలివస్తారు.



## ముస్సిపాలిటిలో వెలసిన.. అవినీతి నిరోధక బ్యానర్

– లంచాల అధికారుల్లో గుండెల్లో గుబేలు – లంచం అడిగితే 14400కు కాల్‌చేయాలి




**నంద్యాల విద్య, ఆగస్టు 7, ప్రభాతవార్త:** అవినీతికి నిలయమైన మున్సిపల్ కార్యాలయంలో చిన్నపనికి, పెద్ద పనికి లంచాలకు అడ్డుకట్ట వేసేందుకు మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో అవినీతి అధికారుల్లో అందోళన మొదలైంది. శనివారం నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో ఏవరైనా లంచం అడిగినా అవినీతికి పాల్పడినా టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని మున్సిపల్ కమిషనర్ పేరుతో బ్యానర్ వెలసింది. మున్సిపల్ కమిషనర్‌గా ఇటీవలనే బాధ్యతలు చేపట్టిన రవిచంద్రారెడ్డి తన ఇంటిని ముందుగా బాగుచేసుకునే ఉద్దేశ్యంతో ప్రక్షాలన కార్యక్రమాన్ని అఫీసు ద్వారానే మొదటలుపెట్టడం పట్టణంలో సంచలనం రేకెత్తింది. మున్సిపాలిటిలో ఏ పని జరగాలన్నా లంచం ఇవ్వనిదే పనులు జరగవనే ఆరోపణలున్నాయి. మరోవైపు రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ శాఖల్లో జరుగుతున్న తతంగం కట్టడి చేసేందుకే ఇలాంటి చర్యలకు పూనుకున్నట్లు తెలుస్తోంది. కార్యాలయానికి వచ్చినప్రతి ఒక్కరికి ఈ అవినీతి అంశం పట్టణంలో ప్రతిఒక్కరి నోట చర్చకు దారితీసింది. ఇల్లుకట్టుకోవాలన్నా లంచం, పేరుమార్చుకోవాలన్నా లంచంతో మున్సిపాలిటిలో అధికారులు పేరుకెక్కారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలో అక్రమణలు అధికమయ్యాయి. రెవిన్యూ విభాగంలో, టౌన్‌ప్లానింగ్ విభాగంలో అవినీతి విలయతాండవం చేస్తుందన్న గుస గుసలు సిబ్బంది నుంచే వినిపిస్తున్నాయి. ఏ పనికావాలన్నా లంచం లేదని ఈకార్యాలయంలో పనులు జరగవనే నానుడి ఉంది. దీంతో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి బ్యానర్ ఏర్పాటు చేయడం పట్టణ ప్రజలు అనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఏవరైనా లంచం అడిగితే టోల్‌ఫ్రీ నంబర్ 14400కు ఫోన్ చేయాలని, అవసరమైతే విడియోతీసి వాయిస్ రికార్డు సైతం అప్లోడ్ చేసి ఫిర్యాదుచేయవచ్చన్నారు. ఈసంఘటనతో మున్సిపాలిటిలో కొంతవరకైనా మార్పువచ్చే అవకాశం కనిపిస్తున్నట్లు పట్టణ ప్రజలు అశిస్తున్నారు.

## పెద్దమ్మ ఆలయానికి రూ.5వేలు విరాళం

**బనగానపల్లెరూరల్,ఆగస్టు7,ప్రభాతవార్త:** మండలంలోని టంగుటూరు శ్రీ పెద్దమ్మ ఆలయానికి అదే గ్రామానికి చెందిన దండ హేమంత్ కుమార్‌రెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు ఆదివారం రూ.5వేలు విరాళాన్ని అందజేశారు.ఆలయం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులకు తమ వంతు విరాళం అందజేసినట్లు దాత తెలిపారు.ఇందుకు ఆలయ కమిటీ సభ్యులు దాతకు కృతజ్ఞతలు తెలిపారు.



## హెల్త్ ఎడ్యూకేటర్ పామన్న.. కడప ఆర్డీ అఫీసుకు సరెండర్

**నంద్యాల, ఆగస్టు 7, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పరిధిలోని చాపిరేవుల పిహెచ్‌సిలో హెల్త్ ఎడ్యూకేటర్‌గా పనిచేస్తున్న మల్లెపల్లె పామన్న పనిచేస్తున్నారు. ఇతన్ని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సామూన్ అదేశాల మేరకు కడప రీజినల్ డైరెక్టర్ కార్యాలయానికి సరెండర్‌చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.వెంకటరమణ తెలిపారు. అతను మహిళల పట్ల లైగింక వేదింపులకు పాల్పడుతున్నారని, పలు అవినీతి అరోపణలతో జిల్లా ఎఐఎస్‌ఎఫ్ ప్రధాన కార్యదర్శి ఓ పత్రికా ప్రకటనలో అరోపించారు.నర్సులపట్ల అసభ్యంగా ప్రవర్తించాడని అరోపిస్తు పత్రికా ప్రకటన జారీచేశారు. దీనిపై ప్రభాతవార్త జిల్లా వైద్యశాఖాధికారి డా.వెంకటరమణ వివరణ అడగగా వచ్చిన అరోపణల మేరకు విచారణచేసి కలెక్టర్ ఇచ్చిన సూచనల మేరకు కడప రీజినల్ డైరెక్టర్ కార్యాలయానికి సరెండర్‌చేసినట్లు తెలిపారు.

## విద్యార్థులు కష్టపడి చదవాలి



**ఆదోని లీగల్,ఆగస్టు 7,ప్రభాతవార్త :** విద్యార్థులు కష్టపడి చదివి బంగారు భవిష్యత్తుకు చేరుకోవాలని క్యాథలిక్ సిస్టర్స్ అన్నారు. ఆదివారం దేవమాత హెల్త్ సెంటర్ కిలిచిన్‌పేట ఆధ్వర్యంలో ఆదివారం వివిధ పాఠశాలల విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండ ఇష్టపడి చదవాలన్నారు. విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. దాదాపు 400మందికి పుస్తకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి ప్రభాకర్,శాంతికుమార్,గౌతమ్,రజినీ తదితరులు పాల్గొన్నారు.

## ‘ఆజాదికా అమృత్ మహోత్సవంపై‘ ర్యాలీ

**ఆదోనిలీగల్, ఆగస్టు07, ప్రభాతవార్త ;** న్యాయసేవాధికారి సంస్థ, ఆదోని రెండో అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయసేవా సంఘం అధ్యక్షులు జి.భూపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఆదోని పరిసర ప్రాంతాల్లో ‘ఆజాదికా అమృత్ మహోత్సవ్‘పై ర్యాలీ నిర్వహించారు. ‘హర్‌గర్ తిరంగా‘ ర్యాలీని మండల న్యాయసేవా సంఘం ప్యానెల్ లాయర్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ జెండా గురించి న్యాయసేవల గురించి ప్రజలకు ప్యానెల్ న్యాయవాదులు అవగాహన కల్పించారు. ప్రజలు ప్రతిఒక్కరు ఉచిత న్యాయసేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ న్యాయవాదులు ఆనంద్, లోకేష్‌కుమార్, వీరేష్ పాల్గొన్నారు.

## ప్రమోషన్ సీనియార్టి లిస్టు తప్పుల తడక

– టిఐఎస్ డేటా ప్రకారం సీనియార్టీ లిస్టు తయారుచేయాలి
–ఎస్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు

**నంద్యాల విద్య, ఆగస్టు 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోన్నతులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఉమ్మడి జిల్లాలోని సీనియార్టీ లిస్టు అవకతవకలుగా ఉందని పరిచేయకపోతే ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుందని ఎస్టీయు రాష్ట్ర సహాధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు గోపాలకృష్ణలు తెలిపారు. ఆదివారం ఎస్టీయు జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి అజాంబగ్, మౌలాలిల అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ప్రమోషన్ కౌన్సిలింగ్‌లో గతంలో ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయుల పేర్లు ఉండడం చట్టవిరుద్దంగా నేరమన్నారు. గత ప్రమోషన్ లిస్టులో పేర్లు ఉండి ఇప్పుడు ప్రమోషన్ లిస్టులో చాలామంది పేర్లు మిస్‌కావడం జరిగిందన్నారు. టిఐఎస్ డేటా ప్రకారం సీనియార్టీ లిస్టు తయారుచేయాలని వారు డిమాండ్ చేశారు. నేడే చివరి రోజు డిఇఒ ప్రకటించడం పాఠశాల వదలి కర్నూలుకు పోవడం ఉపాధ్యాయులకు ఎలా సాధ్యమంటూ ప్రశ్నించారు. విద్యాశాఖలో వింతపోకడలు జరుగుతున్నాయని, రాత్రి జిఓలు ఇచ్చి ఉదయమే సబ్మిట్ చేయాలనే ఉత్తర్వులు సమంజసం కాదన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి స్పందించి దీనిపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ నాగేంద్రకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిమాన్వితుడు ‘మల్లేశ్వరుడు‘



**కొలిమిగుండ్ల, ఆగస్టు 7, ప్రభాతవార్త:** మండలంలోని బందార్లపల్లె గ్రామ సమీపంలో గల నేలబిలం మల్లేశ్వరస్వామి కోట్లాది మంది ప్రజల ఆరాధ్యదైవంగా వెలుగొందుతున్నాడు. మండలంలోని అతిపురాతన దేవాలయాల్లో నేలబిలం మల్లేశ్వరస్వామి ఆలయం ప్రత్యేక చరిత్ర కలిగినదిగా ఈ ప్రాంతవాసులు పేర్కొంటారు. మండల ప్రజలతోనే కాక అనంతపురం, కడప, కర్ణాటక, తదితర ప్రాంతాల ప్రజలచే కోరిన కోర్కెలు తీర్చే ఆరాధ్యదైవంగా మల్లేశ్వరస్వామి పూజలందుకుంటున్నాడు. బందార్లపల్లె గ్రామానికి దూరంగా గుహల ప్రాంతంలో వెలసిన శ్రీ నేలబిలం మహిమాన్వితమైన శైవక్షేత్రంగా విరాజిల్లుతోంది. ముఖ్యంగా కార్తీకమాసంలో వివిధ ప్రాంతాల నుంచి అత్యధికసంఖ్యలో తరలివచ్చిన భక్తులతో ఆలయం కార్తీకమాసాంతం కిక్కిరిసిపోతుంది. కార్తీకమాసంలో చివరి సోమవారం నేలబిలం మల్లేశ్వరస్వామి రథోత్సవం, కళ్యాణం కన్నులపండువగా కిక్కిరిసిన భక్తుల మధ్య అంగరంగవైభవంగా జరుగుతుంది. తిరుణాలను చూడడానికి రెండు కన్నులు చాలవనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఆలయ ఆవరణంలో ఉన్న గుహల్లో పూర్వకాలంలో మునీశ్వరులు తపస్సు చేసేవారని అదే సమయంలో మల్లేశ్వరస్వామిని దర్శించుకునే వారని ప్రతీతి. ఇప్పటికి కూడా ఈ గుహల్లో మునీశ్వరులు సంచరిస్తుంటారని వారి తపఃసిద్ది వల్లే ఈ ఆలయం భక్తుల ఆరాధ్యదైవంగా వెలుగొందుతోందని మల్లేశ్వరస్వామి భక్తుల అపారనమ్మకం.

**ఆలయచరిత్ర :** నేలబిలం సమీపంలోని పంటపొలాల్లో ప్రతిరోజు రాత్రి సమయాల్లో ఒక ఆవు వచ్చి రైతులు సాగు చేసిన పంటను తినివేస్తుండేది. పగలంతా పంటపొలాల్లో ఉంటూ పంటను కంటికిరెప్పలా కాపాడుకున్న రైతులకు రాత్రి సమయాల్లో ఇలా పంటలను పాడు చేస్తుండడంతో రైతులు తీవ్రంగా చింతిస్తూ ఎలాగైనా ఆ ఆవును బంధించాలని ఓ రాత్రి కాపుకాశారు. యధాప్రకారం ఆవు వచ్చి పంటను తిని సమీపంలోని బిలంలోకి వెళ్లింది. కాపుకాసిన రైతులు ఆవు వెంట వెంబడించి బిలంలోకి వెళ్లగా అక్కడ మునీశ్వరులు రైతులకు కనబడినట్లు చెబుతారు. ఇదే బిలంలో మునుల శిష్యుడైన రెండవ ఋషి కళ్యాణస్వామి ఇక్కడే జీవసమాధి చెందారు. దీంతో సమీప బందార్లపల్లె గ్రామప్రజలు కళ్యాణస్వామిని తమ ఇంటి దైవంగా ఆరాధిస్తున్నారు. గ్రామంలో నివసించే ప్రజలు ఎక్కువగా తమ పిల్లల పేర్లను సైతం కళ్యాణస్వామి పేరు వచ్చే విధంగా పెట్టుకుంటూ స్వామి పై తమకున్న భక్తిని చాటుకుంటున్నారు. మహిమాన్వితమైన నేలబిలం మల్లేశ్వరస్వామిని కార్తీక మాసంలో దర్శించి ఈ బిలంలోని నీటిని తలపై చల్లుకుంటూ సకలపాపాలు హరించి పునీతులవుతారని భక్తుల నమ్మకం.

## రిజిస్ట్రేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆర్గనైజర్‌గా.. బనగానపల్లె సబ్‌రిజిస్ట్రార్ శ్రీనివాసరావు ఎన్నిక



**బనగానపల్లె, ఆగస్టు7,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా రిజిస్ట్రేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు నంద్యాల జిల్లా ప్రెస్ అండ్ కల్చరల్ ఆర్గనైజర్‌గా బనగానపల్లె సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.ఆదివారం జరిగిన అసోసియేషన్ ఎన్నికల్లో కోడుమూరు సబ్‌రిజిస్ట్రార్ మహబూబ్ బాషా ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారన్నారు. శ్రీనివాసరావు గతంలో ఐదు సంవత్సరాలు న్యూస్ రిపోర్టర్‌గా పనిచేయడం వల్ల ఈ పదవి ఆయనకు వచ్చినట్లు తెలుస్తోంది.ఈ ఎన్నికలు నంద్యాల జిల్లాగా ఏర్పడిన తరువాత జరిగిన తొలి ఎన్నికలు.నంద్యాల జిల్లా ప్రెస్ అండ్ కల్చరల్ ఆర్గనైజర్‌గా ఎన్నికైన బనగానపల్లె సబ్‌రిజిస్ట్రార్ శ్రీనివాసరావుకు సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి




**బనగానపల్లెరూరల్, ఆగస్టు7,ప్రభాతవార్త:** పట్టణంలోని పీఆర్టీయూ బనగానపల్లె మండలశాఖ కార్యాలయంలో మండల శాఖ అధ్యక్షులు బాలమద్దిలేటి ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్ల పీఆర్టీయూ అధ్యక్షులు ఎస్.వి.కృష్ణారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలలో గరిష్ఠ సర్వీసు నిబంధన 8సంవత్సరాలు కొనసాగించాలని,ఉపాధ్యాయుల పై యాప్‌ల భారం తగ్గించాలని,కొలిమిగుండ్ల మండలంలోని ఉపాధ్యాయులను విధుల్లోకి తీసుకోవాలని,పదోన్నతుల్లో గ్రేడ్–2 ప్రధానోపాధ్యాయుల స్కూల్ అసిస్టెంట్స్ అన్ని స్థానాలు భర్తీ చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దస్తగిరి,రాష్ట్ర ఉపాధ్యక్షులు రామపుల్లారెడ్డి,సంఘం నాయకులు భాస్కర్‌రెడ్డి,ప్రసాదరెడ్డి,ముకుందారెడ్డి,నాగేశ్వరరెడ్డి,శ్రీనివాసరెడ్డి,ఉసేన్‌వలి,వెంకటశివుడు,రఘునాథ్,ప్రసాదరావు,అనిఫ్,మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మద్య సరిగేసు



**కోవెలకుంట్ల.అగస్టు 7,ప్రభాతవార్త :** పట్టణంలో అదివారము రాత్రి ఘనంగా మద్యసరిగేసు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మొహరము వడేకుల్లో బాగంగా మూడు రోజుల పాటు వేడుకలు అనంతనరము మొహరము ముగుస్తుంది.అందులో బాగంగా కోవెలకుంట్ల పట్టణంలో చిన్నబారము చావిడి వద్ద మద్యసరిగేసు ఉత్సవాలు నిర్వహించారు.ఈవేడుకల్లో మతాలకు అతీతముగా హిందువులుగా ఉత్సవాల్లో పాల్గొని ప్రార్థనలు చేశారు.ఇందులో బాగంగా ఏటా మాదిరగనే మాజీ మార్కెట్ యాడు చైర్మన్ తెలుగు దేశము పార్టి సీనియర్ నాయకుడు గడ్డంనాగేశ్వరరెడ్డి ఉత్సవాల్లో పాల్గొని మస్లీంలతో పాటు భక్తి శ్రర్ధలతో ప్రార్థనలు చేశారు.ఈ ఉత్సవాలు మంగళవారముతో ముగియనున్నాయి.

## చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసే వరకు విశ్రమించం



**కర్నూలు న్యూసిటి, ఆగస్టు 7, ప్రభాతవార్త:** రాన్ను ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును చేసే వరకు విశ్రమించకుండా రాష్ట్ర టిడిపి అనుబంధ సంఘాలు పనిచేస్తాయని రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు రక్షణ లేదని, మహిళల మాన ప్రాణాలకు రక్షణ కరువైందన్నారు. వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు అనే బేదం లేకుండా ఒకరిని మించి మరోకరు పోటీపడి మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని వైసీపీ వారి ప్రవర్తన చూస్తే అవంతి శ్రీనివాస్ అరగంట అంటాడు, అంబటి గంట అంటారు. మాదవ్ ఏకంగా జిమ్ అంటూ అశ్లీలత ప్రదర్శిస్తారు. ఇది వైసీపీ వారు సమాజానికి ఇచ్చే సందేశమన్నారు. ఇలాంటి వారికి నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి ఉండడం దురదృష్టకరం అన్నారు. ఎస్సీసెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పాడ్డాక సామాజిక న్యాయం కరువైందన్నారు. ఎస్సీ అయా సామాజిక వర్గాల బాధలు వర్ణనాతీతం అన్నారు. వాణిజ్య సెల్ అధ్యక్షులు దూండి రాకేష్ మాట్లాడుతూ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఏ వ్యాపారస్థున్ని కూడ బ్రతకనివ్వడం లేదన్నారు. కార్యక్రమంలో ఎస్ అబ్బాస్, సోమిశెట్టి నవీన్, పిజి గోపినాథ్, ప్రభాకర్ యాదవ్, మహేష్‌నాయుడు, జేమ్స్, సత్రం రామకృష్ణుడు, సురేష్, వెంకటప్ప, పి హనుమంతరావుచౌదరి, రాజుయాదవ్, పెరపోగు రాజు బజారన్న తదితరులు పాల్గొన్నారు.

## చేనేతలను ప్రభుత్వం అదుకోవాలి

**కర్నూలు మున్సిపాలిటి, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ఆగస్టు 7న జాతీయ దినోత్సవం సందర్భంగా చేనేతలందరికి శుభాకాంక్షలు తెలియజేస్తు రాయలసీమ మహిళా వ్యవస్థాపక సంఘ్ అధ్యక్షురాలు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, వైసీపీ నాయకురాలు శంకుంతల తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మనిషికి కావాల్సిన కూడు, గుడ్డ, గూడు అవసరం దేశంలో వ్యవసాయ రంగానికి మొదటిస్థానం ఉంది. రెండవస్థానం నేతన్నలదే అన్నారు. మనిషి బ్రతకడానికి కూడు ఎంత అవసరమో మనిషి మానాన్ని కాపాడే నేతన్నలకు ఈరోజు ఉపాధి లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చేనేతల పరిశ్రమలకు విరివిగా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేనేత కార్పొరేషన్ పునరుద్దరణకు చేనేతలకు ఉపయోగపడే నూతన విధానాన్ని అమలుచేయాలన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అర్హులైన ప్రతి చేనేతకి అందేలా ప్రభుత్వం చూడాలన్నారు.

## గిరిజనులు చట్టాల పై అవగాహన కలిగి ఉండాలి

**కొత్తపల్లె, ఆగస్టు7,ప్రభాతవార్త:** గిరిజనులు తాగుడుకు బానిసలు కాకుండా చట్టాల పై అవగాహన కలిగి ఉన్నప్పుడే సమాజంలో ఎదగగలరని ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జ్ జి.వెంకటేశ్వరరావు అన్నారు.ఆదివారం కొత్తపల్లె జెడ్పీ హైస్కూల్ ఆవరణం నందు ఏపీ కోర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గిరిజనులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి జి.వెంకటేశ్వరరావు మరియు ఆత్మకూరు సీఐ సుబ్రహ్మణ్యంలు మాట్లాడుతూ గిరిజనులు తాగుడుకు బానిస కాకుండా సమాజంలో కలిసిమెలిసి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారన్నారు.ముఖ్యంగా గిరిజన గూడెలలో తమ పిల్లలకు పౌష్టికాహారం అందించలేక అనేక రోగాలబారిన పడుతున్నారని అలా జరగకుండా చూసుకోవాలని వారు సూచించారు.గిరిజనులు కోపతపలకు గురికాకుండా సామరస్యంగా పరిష్కరించుకోవాలని వారు సూచించారు.గిరిజన పిల్లలను బాగా చదివించుకుంటే ఐటీడీఏ తరుపున ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఇది ప్రతిఒక్కరు గమనించి తమ పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా వారి తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు బార్ ప్రెసిడెంట్ గిరిరాజు,సీనియర్ లాయర్ పుల్లారెడ్డి,ఏపీ కోర్ సిబ్బంది మల్లయ్య, భీమ్‌లా, దీనా, హెడ్‌కానిస్టేబుల్ శేషరామ్ సింగ్,పీసీలు శివకాంత్‌యాదవ్,ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ఆస్పరి,ఆగస్టు 7,ప్రభాతవార్త :** పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతిరైతు సద్వినియోగం చేసుకుంటే అధిక దిగుబడులు, ఎక్కువ ఆదాయం సంపాదించుకోవచ్చని ఏపి సిఎన్ఎఫ్ అధికారి రమణయ్య అనా న్నరు. ఆదివారం మండల పరిధిలోని హలిగేర గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్,ఏపి సిఎన్ఎఫ్ ఆద్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధి మాట్లాడుతూ ఆకుకూరలు,కూరగాయలు పండించే రైతులు చాలావరకు రసాయనిక ఎరువులు, పురుగు మందులు ఎక్కువ మోతాదులో వాడడంతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. అలాకాకుండ ప్రకృతి వ్యవసాయం ద్వార సేంద్రీయ ఎరువులు వాడి కూరగాయలు పండిస్తే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. మన ఇంటి పరిసర ప్రాంతాల్లో కానీ,పొలాల్లో కానీ,వసతి ఉన్న చోట తక్కువ స్థలంలో తక్కువ నీటితో ఎక్కువ కూరగాయలు, ఆకుగాయలు సేంద్రీయ ఎరువుల పద్ధతి ద్వార నాణ్యమైన కూరగాయలను పోషకవనం ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. సేంద్రీయ ఎరువులు పండించిన కాయగూరలు, ఆకుకూరలు తినడం ద్వార చిన్నపిల్లలు,స్త్రీలు,బాలింతలకు పౌష్టికాహార లోపాన్ని నివారించవచ్చున్నారు. రిలయన్స్ ఫౌండేషన్ ద్వార 18రకాల కూరగాయలు, ఆకుకూరల విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి సిఎన్ఎఫ్ సిబ్బంది, ఎన్ఎఫ్ఎంటి గోపాల్, ఐసిఆర్పిలు నరసింహులు, పులిశేఖర్,వాలంటరీలు నరసమ్మ,వెంకట రమణ



# అధిక వర్షాల దృష్ట్యా పత్తిలో కొన్నిమెళకువలు పాటించాలి

**దేవనకొండ,ఆగస్టు 7,ప్రభాతవార్త :** అధిక వర్షాల దృష్ట్యా పత్తిలో వ్యవసాయ అధికారుల సలహాలు,సూచనలు తప్పక పాటించాలని వ్యవసాయాధికారి సురేష్‌బాబు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అధిక తేమ వలన మొక్కలు భూమి నుండి పోషకాలను గ్రహించే స్థితిలో ఉండవని అటువంటి పరిస్థితుల్లో మొక్కలు ఎర్రబడటం,ఎండిపోవడం జరుగుతుందని దీని నివారణకు 2శాతం యూరియా లేదా 1శాతం పొటాషియం నైట్రేట్ మెగ్నీషియం సల్ఫేట్‌తో లీటరు నీటిని కలిపి 5నుండి7రోజుల వ్యవధిలో రెండుమూడుసార్లు పిచికారి చేసుకోవాలన్నారు. 2శాతం పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని పిచికారి చేయడం వలన పొటాషియం,నత్రజని లోపాలను సవరించుకోవచ్చున్నారు. దానిలో తేమ ఎక్కువ ఉండడం వలన పురుగులు, తెగులు వ్యాప్తి చెందడానికి అవకాశం ఉందని దీనికి తగు జాగ్రత్తలు పత్తి పంట నీటిముంపుకు గురైనప్పుడు వేరుకుళ్ళ తెగులు ఆశించడానికి అవకాశం ఉందని దీని నివారణకు తెగులు సోకిన పాదులతో పాటు పక్కవరసల పాదుల చుట్టూ 3గ్రాముల కాపర్‌ఆక్సి ఫ్లోరైడ్ లేదా 1గ్రాము కార్బన్‌డేజియం లీటరు నీటికి కలిపి వేరు తడిచేలా పిచికారి చేసుకోవాలన్నారు. తెల్లదోమ ఉద్రుతి ఎక్కువగా ఉన్నట్లయితే ప్రొఫెనాపాస్, ట్రైజోపాస్,ఎసిటామీప్రిడ్,డైఫెన్‌దూరన్ లీటరు నీటికి 5మి.లీ వేపనూనె 1లీటరు నీటికి ఆకు అడుగుభాగాన పడేటట్లు పిచికారి చేసుకోవాలన్నారు. పత్తిపంటలో ప్రస్తుతం లద్దపురుగు ఉద్రుతి కూడ కనిపిస్తుందని ఎకరాకు 200ఎల్‌ఈ పొగాకు లద్దెపురుగు వైరస్ ద్రావణానికి అరకిలో బెల్లం మరియు శాంటోవిట్‌ను కలిపి సాయంత్రం వేల పిచికారి చేసుకోవాలన్నారు. అలాగే పత్తిలో కాయకుళ్ళ నివారణకు లీటరు నీటికి 3గ్రాముల కాపర్ ఆక్సి ఫ్లోరైడ్ మరియు 100మి.గ్రా స్ట్రెప్టో సైక్లిన్ మందును కలిపి వారం రోజులు పిచికారి చేసుకోవాలన్నారు. ఇవన్నీ జాగ్రత్తలు పాటిస్తే మంచి లాభాలు ఘడించవచ్చని తెలిపారు.

# పెండింగ్ బకాయిలపై .. రాష్ట్రవ్యాప్త నిరసనలు జయప్రదం చేయండి




**కర్నూలు విద్య, ఆగస్టు 7, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా 13 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తు ఈనెల 10న రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల ఖజానా కార్యాలయాల ఎదుట నిరసన ప్రదర్శనలు జయప్రదం చేయాలని రాష్ట్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్ తిమ్మన్న పిలుపునిచ్చా చ్చరు. ఈమేరకు 7న కర్నూలు నగరంలోని సలాంఖాన్ ఎస్టీయు భవన్లో జిల్లా అధ్యక్షులు గోకారి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 10వ తేదిన బుధవారం రాష్ట్రంలోని 26 జిల్లాల ఖజానా కార్యాలయాల ఎదుట నిరసన ధర్నాలు జరుగుతాయన్నారు. గత సంవత స్సర కాలంగా ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లకు రావాల్సి న భవిష్య నిధి రుణాలు, జీవిత భీమా చెల్లింపులు, సంపాదిత సెలవు నగతదీకరణ బిల్లులు, కరువుభత్యం బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని కూతురు పెళ్లి ఖర్చుల రుణం దరఖాస్తు చేస్తే మనవరాలు బారసాలకు కూడ మంజూరు కావడం లేదన్నారు. జాతీయ విద్యావిధానంతో 3,4,5 తరగతుల విలీనాన్ని విరమించి జిఓ నం.117, 128లను రద్దుచేయాలన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామి మేరకు సిపిఎస్‌ను వెంటనే రద్దుచేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలన్నారు. 2002, 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు ఓపిఎస్‌ను వర్తింపచేయాలని, ఏకీకృత రూల్స్ సమస్యను పరిష్కరించాలని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ప్లస్ 2 విద్యను ప్రవేశపెట్టి జెఎల్ ప్రమోషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోవింద్, దేవదాసు, నాగరాజు, గోవింద్‌నాయక్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య ఉద్యమంపై చిత్రలేఖనం పోటీలు



**నంద్యాల హాస్పటల్ , ఆగష్టు 7, ప్రభాతవార్త:** కళారాధన నంద్యాల అధ్వ ర్యంలో దేశస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని అజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా ఆదివారం స్వాతంత్ర్య ఉద్యమగట్టాలపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డా.రవికృష్ణ, కార్యదర్శి కూర ప్రసాద్, రంగనాద్, మున్నా పోటీలను పర్యవేక్షించారు. మీ జీవిత లక్ష్యం ఏది, ఏవిధంగా లక్ష్యాలను చేరుకుంటారు అన్న అంశంపై వక్తృత్వపు పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిత్రలేఖనం విద్యార్థుల్లో చైతన్యాన్ని, ఆలోచన జ్ఞానాన్ని పెంపొందిస్తుందని ఈచిత్రలేఖనం ద్వారా సమాజంలో జరిగే మంచి చేడు కార్యక్రమాలను బొమ్మలరూపంలో వివరించవచ్చని వక్తలు పేర్కొన్నారు. పోటీలకు శేషఫణి, మంజూల న్యాయ నిర్ణేతలుగా వ్యవహారించారు. కీర్తిరెడ్డి, రత్న, ప్రతిభ జాస్మిన్, యశ్వవిలతో జూనియర్ విభాగంలో అప్రోచ్, అస్మిత, రేచల్, సుజన విజేతలుగా నిలిచారు. సోమవారం శాస్త్రీయ జానపద, సాధారణ దేశభక్తి విభాగాలలో సోలో మరియు బృందగాన పోటీలు నిర్వహిస్తామని నిరా వ్వాహకులు తెలిపారు.

# అంగరంగా వైభవంగా ఏకాదశి కళ్యాణోత్సవ పూజా కార్యక్రమాలు



**నంద్యాల రూరల్, ఆగష్టు 7, ప్రభాతవార్త:** మండలంలోని పోలూరు గ్రామంలో వెలసిన శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామికి ఏకాదశి కళ్యాణోత్సవ పూజా కార్యక్రమం అంరంగవైభవంగా నిర్వహించారు. వీరభద్రస్వామి భక్తులు శేఖర్, పవన్, చైతన్య, నిహార్ ప్రవీణ్‌లు మాట్లాడుతూ శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో శ్రావణమాసం శుద్ధదశమి ఆదివారం వేదపండితులు కోలనుభారతి ఆలయ పంచాంగకర్త శశిభూష్ సిద్దాంతి అధ్వర్యంలో ఉదయం స్వామివారికి, అమ్మవారికి పంచామృతాభిషేకాలు, గణపతిపూజ, గోపూజ, రుద్రహోమం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేదమంత్రోచ్ఛరణలతో, ఆలయ పరిసరాలు మారుమోగాయి. 11 సంవత స్సరాల నుంచి స్వామి, అమ్మవార్లకు కళ్యాణాని న్న అత్యంత వైభవంగా 8వ తేదిన ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసినట్లు పేర్కొన్నారు.

# స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

**నంద్యాల క్రైం, ఆగష్టు 7, ప్రభాతవార్త:** కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లాల స్టాంప్ రిజిస్ట్రేషన్ శాఖ ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈఎన్నికలకు కర్నూలు జిల్లా కమిటీని శిరివెళ్ల సబ్‌రిజిస్ట్రార్ సుబ్రమణ్యం, నంద్యాల జిల్లాకు ఎస్ మహబూబ్‌బాష ఎన్నికల పరిశీలకులుగా వ్యవహారించారని డిస్ట్రిక్ ప్రెస్ అర్గనైజర్ కె శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు జిల్లాల ఎన్నికలు ఏకగ్రీవంగా ముగియడంతో ఆ రిజిస్ట్రేషన్‌శాఖ హార్షం వ్యక్తం చేశారు. జెవిఎన్ రాజు అధ్యక్షులుగా, వైస్ ప్రసిడెంట్ సర్వేశ్వరనాథ్, జనరల్ సెక్రటరీగా హాజిమియా, జాయింట్ సెక్రటరీగా ఫిరోజ్, ట్రెజరర్‌గా రమేష్ కమిటీమెంబర్లుగా అబ్దు ల్‌సత్తార్, ఎం అదినారాయణ, ఎస్ఎండి నబి, టి తేజోవతిలను ఎన్నుకోవడం జరిగిందని శ్రీనివాసరావు తెలిపారు.

# బైక్ స్కిడ్ అయి వ్యక్తికి రక్తగాయాలు

**- అండర్‌గ్రౌండ్ రైల్వే బ్రిడ్జి కింద రోడ్డుప్రమాదం..**



**వెల్దుర్తి,ఆగస్టు7,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని అండర్‌గ్రౌండ్ రైల్వే బ్రిడ్జి కింద ఆదివారం బైక్ స్కిడ్ అయి ఒక వ్యక్తికి రక్తగాయాలు అయిన సంఘటన చోటుచేసుకుంది.ఆ ప్రదేశంలో చినుకు పడితే చాలు చిత్తడిగా ఉండడం తెలిసిందే.అధికారుల పర్యవేక్షణ లోపమో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యమో బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేశారు కాని వాన నీరు పోయేందుకు వీలు లేకుండా ఉంది.దీంతో ఎప్పుడు వాన పడిన బైక్‌లు స్కిడ్ కావడం గాయాల పాలు కావడం జరుగుతుంది.ఒక్కోసారి బస్సు సైతం వాన నీటిలో ఇరుక్కొన్న సంఘటనలు జరిగాయి.ఈ క్రమంలోనే అటుగా వస్తున్న బైక్ స్కిడ్ అయి అతని తలకు రక్తగాయాలు అయిన సంఘటన చోటుచేసుకోగా హైవే పెట్రోలింగ్ పోలీస్ సిబ్బంది 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వగా ఆ వ్యక్తిని అంబులెన్స్ దాకా తీసుకెళ్లి వైద్యసేవలకు తరలించారు.

# అజాది కా అజరామరం




**బండిఆత్మకూరు, ఆగష్టు 7, ప్రభాతవార్త:** అజాది అంటే స్వేచ్చా అమృత్ అంటే అజరామరం మహోత్సవం అంటే అతిపెద్ద సంరంభం అని అర్థం భారత స్వాతత్ర్య చరిత్రతో ముడిపడి ఉన్న క్షణాలను గుర్తించుకోవడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. బ్రిటీష్ తెల్లదొరల కంబందాల హస్తాల నుంచి విముక్తి కలిగి 75 సంవత స్సరాల కావస్తున్న సందర్భంగా స్వాతత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించాలని కేంద్ర ప్రభత్వం నిర్వణయించింది. అందులో భాగంగా ఆదివారం బండిఆత్మకూరు మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు స్థానిక ఎస్ఐ పోలీస్ సిబ్బంది సంయుక్త అధ్వర్యంలో అజాదికా అమృత్ మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర భ్బంగా ఎస్ఐ టి బాబు మాట్లాడుతూ భారతజాతి దాష్యశృంఖాలల నుంచి విముక్తి కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలు సైతం తృణపాయంగా త్యాగం చేసిన ఫలితమే 1947లో దేశానికి స్వరాజ్యం సిద్దించిందన్నారు. అనంతరం విద్యార్థులందరు పాఠశాల నుంచి బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈకార్య క్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆజాదికా అమృత్ మహోత్సవ్ ర్యాలీ

**- వెల్దుర్తిలో జాతీయజెండాతో పొదుపుమహిళల ర్యాలీ**



**వెల్దుర్తి,ఆగస్టు7,ప్రభాతవార్త :** ఆజాదికా అమృత్ మహోత్సవ్ సందర్భంగా ఆదివారం పొదుపుసంఘం మహిళలు జాతీయజెండాలతో ర్యాలీ నిర్వహించారు.గణేశ్,రాణితోట గ్రామైఖ్యసంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు,పొదుపుసంఘాల మహిళలు,విబికెలతో కలసి పట్టణ పురవీధుల్లో స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరిస్తూ జైహింద్ అంటూ ర్యాలీ చేశారు.ఆ అమరవీరులను అందరు స్మరించుకుందామన్నారు.ఈ కార్యక్రమంలో గణేశ్ గ్రామైఖ్యసంఘం అధ్యక్షురాలు జగదీశ్వరి,విబికెలు శ్రీవిద్య,కళావతి,పొదుపుసంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# వందరోజుల పోరుబాటలో పోస్టుకార్డు ఉద్యమం




**నంద్యాల విద్య, ఆగష్టు 7, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై ఎపీటిఎఫ్ అధ్వర్యంలో రాజీలేని పోరాటం కొనసాగిస్తామని వందరోజల కార్యక్రమంలో భాగంగా పోస్టుకార్డు ఉద్యమాన్ని చేపట్టినట్లు ఎపీటిఎఫ్ జిల్లా అధ్యక్షుల రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి శివయ్యలు తెలిపారు. అదివారం పోస్టాఫిసు ఎదురుగా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు ఈసందర్భ ంగా వారు మాట్లాడూతూ ప్రభుత్వం ఉపాధ్యాయులపట్ల కక్షపూరిత ధోరణి వ్యవహరిస్తుందని ఆరోపించారు. సిపిఎస్ రద్దుచేయాలని, 3,4,5 తరగతుల విలీనాన్ని అపాలని, అన్ని పాఠశాలల్లో తెలుగు, ఆంగ్లం మీడియం ఉండాలని, పిఆర్‌సి 27 శాతానికి తగ్గకుండా మంజూరు చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కరోనాతో మృతిచెందిన ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు ఇవ్వాలని, పిఎఫ్, ఎపిజిఎల్ఐ, డిఎ బకాయిలు సంపాదిత సెలవు, అరియర్స్ వెంటనే చెల్లించాలని, మున్సిపల్ ఉపాధ్యాయుల పిఎఫ్ సౌకర్యాలు కలి ్పంచాలని ఎపీటిఎఫ్ జాయింట్‌స్టాఫ్ కౌన్సిల్ సభ్యత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రా ష్ట్ర కౌన్సిలర్ నాగేంద్రప్రసాద్, సుందర్‌రావు, వివిద మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# నేడు వెల్దుర్తికి పత్తికొండ ఎమ్మెల్యే రాక

**వెల్దుర్తి,ఆగస్టు7,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలో సోమవారం నిర్వహించే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి హాజరవుతున్నారని ఎంపిడిఓ సుబ్బారెడ్డి,పిఆర్ ఏఇ సురేంద్రరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ఆర్‌బికెను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభిస్తారన్నారు.అనంతరం గడపగడపకు కార్యక్రమం ఉంటుందని మండలంలోని అన్ని శాఖల అధికారులు,వాలంటీర్లు తప్పక హాజరు కావాలని ఎంపిడిఓ సూచించారు.

# విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ

**- కష్టపడి చదివి బంగారు భవిష్యత్ చేరుకోవాలి**



**ఆదోనిలీగల్, ఆగస్టు07, ప్రభాతవార్త ;** దేవమాత హెల్త్ సెంటర్ కిలిచినపేట ఆధ్వర్యంలో క్యాథలిక్ సిస్టర్స్ ఆదివారం వివిధ పాఠశాలల విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం సిస్టర్స్ మాట్లాడుతూ కష్టపడి చదివి బంగారు భవిష్యత్‌కు చేరుకోవాలన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్య పడుతుందన్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. దాదాపు 400 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి ప్రభాకర్, శాంతకుమార్, గౌతమ్, ప్రాంచీస్, రజిని తదితరులు పాల్గొన్నారు.

# 11న మండల సర్వసభ్య సమావేశం

**నందికొట్కూరు,ఆగష్టు 7,ప్రభాతవార్త:** ఈ నెల 11న నందికొట్కూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించబడుతుందని మండల అభివృద్ధి అధికారి శోభారాణి ఓ ప్రకటనలో తెలిపారు. యం.పి.పి. మురళీకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి పాలకులు అందరు పాల్గొంటారని కావున అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆమె తెలిపారు.

# మొహరం వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి



**దేవనకొండ,ఆగస్టు 7,ప్రభాతవార్త :** మొహరం వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ ఏపి శ్రీనివాసులు సూచించారు. మండలంలోని పీర్లపండుగ జరిగే గ్రామాలలో మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకునే పీర్లపండుగను అందరు కలిసికట్టుగా ఎలాంటి ఘటనలు జరుగకుండ ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు. పీర్లపండుగ వేడుకల్లో ఎవరైనా ఘర్షణలకు పాల్పడితే అట్టివారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఆర్ఐ అవినీతి,అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి సస్పెండ్ చేయాలి

**- సిపిఐ మండల కార్యదర్శి హోతూరప్ప**

**ఆలూరు,ఆగస్టు 7,ప్రభాతవార్త :** ఆలూరు మండల ఆర్ఐ అవినీతి,అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి సస్పెండ్ చేయాలని సిపిఐ మండల కార్యదర్శి హోతూరప్ప అన్నారు. ఆదివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆలూరు మండల ఆర్ఐగా పనిచేస్తూ మండలంలో అధికార పార్టీ నాయకుల అండతో విచ్చలవిడిగా అవినీతి,అక్రమాలకు పాల్పడ్డారని జిల్లా ఉన్నతాధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపి ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గత నాలుగేళ్ల నుండి తహశీల్దార్ కార్యాలయంలో అన్నీ తానై తహశీల్దార్‌లను డమ్మీలను చేసి నడిపించాడని పనిచేసిన కాలంలో డీలర్‌షిప్‌ల వ్యవహారంలో విపరీతంగా అవినీతికి పాల్పడ్డాడని భూముల వ్యవహారంలో వెబ్‌ల్యాండ్‌లో ఒకరి భూములు ఒకరి మీదకి మార్పులు చేయడం,పరంబోకు భూములను అధికార పార్టీ నాయకుల పేర్లతో ఎక్కించడం అనేక అవకతవకలకు పాల్పడ్డాడని భూముల ఆక్రమణల విషయంలో గత తహశీల్దార్ సస్పెండ్ కావడానికి కూడ ఈ ఆర్ఐ పాత్రే కీలకమన్నారు. జిల్లా కలెక్టర్ అవినీతికి పాల్పడిన ఆర్ఐ అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**నందికొట్కూరు,ఆగష్టు 7,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జీ పి.రాజారామ్ అన్నారు.అజాదీకా అమృత మహోత్సవ కార్యక్రమంలో బాగంగా పట్టణంలోని ఎ.బి.యం.పాలెంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు వాక్‌స్వాతంత్రం ఉందని ఎదుటి వ్యక్తి మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడితే అది చట్టరిత్యా నేరమని, మీరు ఏదైన సమస్యతో కోర్టులో కేసులు ఉంటే లోక అదాలత్ ద్వారా రాజీ మార్గంలో పరిష్కారించుకోవచ్చునని, లాయర్‌ను పెట్టుకోలేని పరిస్థితులు ఉంటే న్యాయస్థానమే ఏర్పాటు చేస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు అందరు సహాకరించాలని, మంచి చెట్లను ఇంటి పరిసరాలలో వేసుకొని వాటిని సంరక్షించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చిన్నరాజు, న్యాయవాదులు జ్యోతి, స్వామిరెడ్డి, రాజశేఖర్‌రావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, స్థానికులు పాల్గొన్నారు.

# టి.యన్.ఎస్.ఎఫ్‌లో పలువురు చేరిక

**నందికొట్కూరు,ఆగష్టు 7,ప్రభాతవార్త:** పట్టణంలో తెలుగుదేశం పార్టీకి అనుసంధాన విద్యార్థి విభాగం(టి.యన్.ఎస్.ఎఫ్)లోకి వివిధ విద్యార్థి సంఘాలకు చెందిన వారు షాకీర్ అధ్వర్యంలో తాలుకా అధ్యక్షులు అనిల్‌కుమార్ సమక్షంలో చేరారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్రంలో సి.యం. జగన్ ప్రభుత్వం విద్యను వ్యాపార కేంద్రంగా మార్చిందని, ప్రభుత్వ నిభంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అంతే కాక పుస్తకాలను కచ్చితంగా తమ వద్దనే కొనాలని వేలా రూపాయలు వేస్తున్నారని,విద్యార్థుల సమస్యల పరిష్కారానికి విద్యార్థి సంఘాలు ఏకమై ఉద్యమించాలని వారు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వెంకటేష్, వేణుగోపాల్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



# వాగులో కొట్టుకుపోయిన కారు.. ఒకరు మృతి

**నంద్యాల, ఆగష్టు 7, ప్రభాతవార్త:** ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులో ఒక కారు కొట్టుకుపోవడంతో ఒకరు మృతిచెందిన సంఘటన నంద్యాల జిల్లా పాణ్యం మండలం గగ్గటూరు ప్రాంతంలో జరిగింది. కుందూనదికి ఉధృతంగా వరదనీరు రావడంతో ప్రవాహానికి కారు కొట్టుకుపోయింది. సుదూర ప్రాంతానికి పోయిన కారును తాడుతో లాగే ప్రయత్నం చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కర్నూలుకు చెందిన నలుగురు స్నేహితులు స్టాఫ్‌వేరు ఇంజనీర్ కావడం విశేషం. ఒక కారుతో కొత్తూరు సుబ్రమణ్యశ్వేస్వామి దర్శనానికి బయలుదేరారు. గోస్పాడు మండలం రాయపాడు నుంచి గగ్గటూరు గ్రామానికి మార్గమధ్యలో ఉన్న బ్రిడ్జివద్దకు చేరుకోగా ఆ సమయంలో కుందూనది బ్రిడ్జిపై నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. కారులో నలుగురు వాగు దాటేందుకు ప్రయత్నించగా నీటి ప్రవాహానికి కారుకొట్టుకు



పోయింది. భారీవర్షపునీరు అధిక వర్షాలు కురియ డంతో ఉధృత ప్రవాహాన్ని గమనించకుండా వెల్లడంతో కారు అదుపుతప్పి వాగులో కొట్టుకుపోయింది. గమనించిన స్థానికులు వారిని కాపాడే ప్రయత్నం చేసి ముగ్గురిని ప్రాణాలతో రక్షించారు. దినేష్ అనే వ్యక్తిమృతి చెందారు. మృతుడు కర్నూలుకు చెందిన వ్యక్తిగా పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## ఉరుకుంద ఈరన్నస్వామి సన్నిధిలో..
# రాంపురెడ్డి సోదరులు

**కౌతాళం, ఆగస్టు07, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి దేవస్థానంలో రాంపురెడ్డి సోదరులు స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు వై.సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, ఎంపీపీ శ్రీమతి వై.గిరజమ్మ, సర్పంచ్ వై.జయమ్మ తదితరులు శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా ఉరుకుంద ఈరన్నస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం శాలువా కప్పి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉరుకుంద ఈరన్నస్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రావణమాస ఉత్సవాలను భక్తులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆలయ అభివృద్ధికి తమవంతుగా ఎప్పటికప్పుడు సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వాణి, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## సబ్ రిజిస్టార్ ఎంప్లాయిస్ అసోసియేషన్.. నూతన బాడీ ఎన్నిక..



: ప్రదాన కార్యదర్శి ఎం.హాజిమియా

**కల్లూరు, ఆగష్టు, 07, ప్రభాతవార్త :**
కర్నూలు నగరంలోని డిస్టిక్ రిజిస్టర్ కార్యాలయం నందు సబ్ రిజిస్టర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన బాడీ ఎన్నుకున్నట్లు కర్నూలు డిస్టిక్ ప్రెసిడెంట్ ఎస్ మహబూబ్ బాషానంద్యాల ప్రదాన కార్యదర్శి ఎం.హాజిమియా పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ కర్నూలు వైస్ ప్రెసిడెంట్ మౌలాలి జనరల్ సెక్రటరీ జె.ప్రవీణ్ కుమార్ జాయింట్ సెక్రటరీ జిఎస్ రాందాస్ ట్రెజరర్ శివకుమార్ నంద్యాల ప్రెసిడెంట్ జేవియన్ రాజు వైస్ ప్రెసిడెంట్ పి సరే వ్వశ్వర నాథ్ జాయింట్ సెక్రటరీ ఎన్ ఏఆర్ ఫిరోజ్ ట్రెజరర్ ఎం రమేష్‌లను నూతన బాడిగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. సబ్ రిజిస్టర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అభివృద్ధి కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు పేర్కొన్నాట్లు తెలిపారు.

# జర్నలిస్టుల ఇళ్లస్థలాల జోలికి వస్తే చూస్తు ఊరుకోం..



**కర్నూలు మున్సిపాలిటి, ఆగష్టు 7, ప్రభాతవార్త:** జర్నలిస్టుల ఇళ్లస్థలాల జోలికి వస్తే చూస్తు ఊరుకునేది లేదని ఉమ్మడి కర్నూలు జిల్లా జర్నలిస్టు యూనియన్ జేఏసి హెచ్చరించింది. ఆదివారం టిజివి కళా క్షేత్రంలో చైర్మన్ సత్యన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు. పైసలిచ్చి కొన్న జగన్నా థగట్టు జర్న లిస్టు స్థలాలను స్వాధీనం చేసుకోవాలని చూస్తే ఊరుకోమని హెచ్చరించారు. సొసైటి ద్వారా ప్రభు త్వం నిర్ణయించిన రేటుకు కొనుకున్న ప్లాట్లను మళ్లి స్వాధీనం చేసుకునే అధికారం అధికారులకు ఎక్కడి దని ప్రశ్నించారు. ఎన్నో ఇబ్బందులతో డబ్బులు కూడబెట్టుకొని జర్నలిస్టులు కొన్న స్థలాలను కొందరు అక్రమార్కులు కన్నేసి కబ్జాలకు ప్రయత్నిస్తున్నారని అలాంటి కబ్జాదారుల పట్ల చట్టపరమైన చర్యలకు జేఏసి నాయకులు డిమాండ్ చేశారు. కబంద హస్తం నుంచి ఇంటిస్థలాలను కాపాడుకునేందుకు రెవిన్యూ, కార్పొరేషన్, పోలీస్, జర్నలిస్టులతో ఒక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అక్రిడిటేషన్ అనేది జర్నలిస్టుల హక్కుని ఆ హక్కును కాలరాసేవిధంగా ప్రభుత్వం ఇచ్చిన జిఓను రద్దుచేయాలని జేఏసి డిమాండ్ చేసింది. సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు మద్దిలేటి, మస్తాన్, సాయికుమార్ నాయుడు, దాశెట్టి శ్రీనివాసులు, బాబురావు, ఎస్‌కే మహేష్, బసవరాజు, చంద్రయ్య, లక్ష్మీ ్మనారాయణ, శీలం శేషు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బళ్లారి రాఘవ అవార్డు పొందిన సీనియర్ జర్నలిస్టు రచయిత, కళాకారుడు పత్తి ఓబులయ్యను ఘనంగా సన్మానించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు.

## స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల.. మర్యాదగా ప్రవర్తించండి
- జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి



**నంద్యాల, ఆగష్టు 7, ప్రభాతవార్త:** గ్రామాల్లో శాంతిభద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేయాలని, స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని చట్టపరిధిలో వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదేశించారు. ఆదివారం ఆళ్లగడ్డ సబ్‌డివిజన్ పరిధిలోని దొర్నిపాడు పోలీస్‌స్టేషన్‌ను అకస్మికంగా తనిఖీచేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. స్టేషన్‌లోని లాకప్ గదులను పరిశీలించారు. పలు రికార్డులను తనిఖీచేశారు. చాలకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు అడిగి తెలుసుకొని వాటిని త్వరగా పూర్తిచేయాలన్నారు. అసాంఘీక కార్యకలాపాలైన గుట్కా, మట్కా, నాటుసారా, జూదం అక్రమ మద్యం, పిడిఎస్ రైస్ అక్రమ రవాణాలు పూర్తిస్థాయిలో అరికట్టాలని ఆదేశించారు. పోలీస్‌స్టేషన్‌లో ఉన్న వాహనాలు ఏ కేసుల్లో పట్టుబడ్డాయి వాటి వివరాలు అడిగి చట్టప్రకారం వాటిని సంబంధిత యజమానులకు అందజేయాలని ఆదేశించారు. మహిళలకు సంబంధించిన నేరాలు, అదృశ్యం కేసుల్లో త్వరగా స ్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆళ్లగడ్డ రూరల్ సిఐ రాజశేఖర్‌రెడ్డి, ఎస్పీ సిసి ఫయాజ్‌బాష తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన చింతలాముని,నల్లారెడ్డి దశమి ఉత్సవాలు..



**ఆస్పరి, ఆగష్టు 7, ప్రభాతవార్త**
మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో శ్రీ చింతలాముని, నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామి వారి ఆలయంలో స్వామి వారికి ఆకుపూజ, పుష్పాభిషేకం, పంచామృతాభిషేకం, మహామంగళారతి తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడురోజుల పాటు జరిగే దశమి ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ ఆలయ ధర్మకర్త పి పార్వతి ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. దశమి ఉత్సవాలకు కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడుతో పాటు వివిద రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కలు తీర్చుకుంటారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. దశమి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఎస్ఐ వరప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు సీతారామిరెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, వెంకన్న, పులికొండ రంగన్న, మాబు, దస్తగిరి, మునిస్వామి, వెంకటేష్, రాజన్న, నల్లన్న తదితరులు పాల్గొన్నారు.



## మల్లన్నను దర్శించుకున్న లోకాయుక్త న్యాయమూర్తి



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు07, ప్రభాతవార్త :** శ్రీశైలం మల్లన్న సన్నిదిలో ఆదివారంనాడు లోకాయుక్త న్యాయమూర్తి హరిచం ద్రమి శ్రా దంపతులు శ్రీశైలం మల్లన్న దర్శనార్థం వారు శ్రీశైలంకు చేరుకున్నారు. కాగా వారికి ఆలయ రాజగోపురం వద్ద వారికి ఆలయ ఆదికారులు, అర్చకస్వాములు సంప్రదాయ బద్దంగా స్వాగతం పలికారు. తదుపరి ప్రముఖులు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి అలయ ప్రాకారమండపంలో అర్చకస్వాములు, వేదపండింతులు వేదమంత్రాలు వల్లించి తీర్ధప్రసాదాలును అందించారు. తదుపరి దేవస్థానం సహాయ కార్యనిర్వహణాదికారి హరిదాసు స్వామివార్ల శేషవస్త్రలతో సత్కరించి లడ్డూప్రసాదాలు అందజేసారు.

## ఉప్పొంగుతున్న తుంగభద్రమ్మ
- టిబి డ్యాంకు 30గేట్లు ఎత్తివేత



**హొళగుంద, ఆగష్టు 7, ప్రభాతవార్త**
కర్ణాటక రాష్ట్రంలోని హొస్పేట వద్ద ఉన్న తుంగభద్రమ్మకు వరదనీటి ఉధృతితో ఉప్పొంగుతుంది. గత వారం రోజులుగా ఎగువ ప్రాంతాలైన మలనాడు, కీర్తనహాళి ,, శివమొగ్గ, శృంగేరి తదితర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు వరదనీరు పోటెత్తింది. దీంతో ఆదివారం సాయంత్రానికి 20గేట్లు రెండున్నర అడుగుల మేర మరో పదిగేట్లు ఒకటిన్నర అడుగుల మేర ఎత్తి దిగువకు సుమారు 1,09,214క్యుసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు డ్యాం అధికారులు వెల్లడించారు. డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 1632 అడుగుల్లో 101.343టిఎంసిల నీరు నిల్వ ఉందని డ్యాంలోకి సుమారు 1,09,214క్యుసెక్కుల నీరు ఇన్‌ఫ్లో రూపంలో డ్యాంలోకి వచ్చి చేరుతున్నట్లు తుంగభద్ర బోర్డు అధికారులు తెలిపారు. యధేచ్ఛగా కురుస్తున్న వర్షాల కారణంగా డ్యాంలోకి వరదనీరు గత కొద్దిరోజులుగా కొనసాగుతుండడంతో డ్యాం నిండుకుండలా తొణికిసలాడుతుంది.

## మాలమల్లేశ్వరుడికి విశేష పూజలు

**హొళగుంద, ఆగష్టు 7, ప్రభాతవార్త :**
మండలంలోని నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట గ్రామాల మద్య ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు గిరిస్వామి, మనోహర స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి అభిషేకం, బండారు అర్చన, అమ్మవారికి కుంకుమార్చన, మహామంగళారతినిచ్చి ప్రత్యేక విశేష చేశారు. మహిళలు ప్రతిమెట్టుకు బండారు అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, సభ్యుల ఆద్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా నంద్యాల గాంధీ పుస్తకావిష్కరణ

**- మహాత్ముల అడుగుజాడల్లో జాతి నడవాలి**

**నంద్యాల విద్య, ఆగష్టు 7, ప్రభాతవార్త:**
దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత ్సరాల సందర్భాన్ని పురస్కరించుకొని అజాదికా అమృత్ మహోత్సవాలు దేశమంతటా జరుపుకుటుంటున్న ఈసందర్భంగా నంద్యాల్లో స్వాతంత్ర్య సమర యోధుడుగా పేరుగాంచి నంద్యాల గాంధీగా పేరుపొందిన కీర్తి శే. ఖాదరబాదర నరసింగరావు జీవిత చరిత్రను నంద్యాల గాంధీగా పుస్తకాన్ని అవిష్కరించారు. ఆదివారం వివేకానంద అడిటోరి యంలో నందిరైతు సమాఖ్య అధ్వర్యంలో వార సుడు డా.రవీంద్రనాధ్ అధ్యక్షత ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీచంద్రారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దేశం సులోచన, క్రైప రాముడు విద్యాసంస్థల అధినేత డా.రామకృష్ణారెడ్డి, డా.ఉదయ్‌శంకర్, తహాశీల్దార్ శ్రీనివాసులు పాల్గొని ప్రసంగిచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నరసింగరావు నంద్యాల మున్సిపల్ ప్రధమ చైర్మన్‌గా ఎన్నుకోబడి ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలకు బాట వేశారన్నారు. రాయసీమ అభివృద్ధికి కారణమైన శ్రీబాగ్ ఒడంబడికలో ఈయనపాత్ర ఎనలేనిదన్నారు. వారసుడు డా.రవీం ద్రనాద్ మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి డా.నీలం సంజీవరెడ్డి స్వాత ంత్ర్య సమరయోధుడు గాడిచెర్ల హరి సర్వోత్తమ రావు, టంగుటూరి ప్రకాశం పంతులు వారి అధ్వర్యంలో మాతండ్రిగారు స్వాతంత్ర్య ఉద్య మంలో తమవంతు కృషిచేశా రన్నారన్నారు. ఈయన పేరుతో నంద్యాల గాంధీ అనే పుస్తకాన్ని గొట్టిముక్కల సుబ్రమణ్యశా స్త్రీ రచించారన్నారు. ఈపుస్తకంతో కృతిపంచకం అనే పుస్తకాన్ని కూడ అవిష్కరించారు. డా. రవీంద్రనాధ్ జ్ఞానప్రసూన దంపతులను డా.ఉదయ్‌శంకర్, సత్య శివ సుందరీ దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డా.హైగ్రీ వాచారి, డా.రమణమూర్తి, డా.సహాదేవుడు నిర్వాహణ కమిటీ ప్రతినిధి అన్నెం శ్రీనివాసరెడ్డి, న్యాయవాది శ్రీనివాసరావు, శేషఫణి, కృష్ణారెడ్డి, ఓబులపతి, చంద్రశేఖర్‌రెడ్డి, మహాబూబ్ బాష, నీలకంఠమాచారి, రఫీ, కొప్పుల ప్రసాద్, నరేంద్రలు ఉద్యమ కవితలను వినిపించారు. కార్యక్రమంలో శైల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు కార్య క్రమాలు అందరిని అలరించాయి.



## చేనేతకు చేయూత నిద్దాం..

**నంద్యాల విద్య, ఆగష్టు 7, ప్రభాతవార్త:** చేనేత ఉత్పత్తులను అందరం ఉపయోగించుకొని వారికి చేయూత నిద్దామని జిల్లా రెవిన్యూ అధికారి పుల్లయ్య పేర్కొన్నారు. ఆదివారం జాతీయ చేనేత దినోత్సవంలో భాగంగా పట్టణంలోని గాంధీచౌక్ సర్కిల్ నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా చేనేత ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం ప్రతియేడాది కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తుందని తెలిపారు. ప్రతిఒక్కరు చేనేత ఉత ్పత్తులను ఉపయోగంలోకి తీసుకురావాలని దీని వల్ల ఆరోగ్య సమస ్యలు కూడ రావని తెలిపారు. రాష్ట్రంలో వేలాది చేనేత కుటుంబీకులు ఈ ఉత్పత్తులపైనే అధారపడి జీవిస్తున్నారని తెలిపారు. నాణ్యమైన దుస్తులు చేనేత ద్వారానే లభ్యమవుతాయని అన్నిరకాల వయస్సు వారికి ఈ దుస్ ్తలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని రాష్ట్రంలో చేనేతకు సంబంధించి యంత్రాలను కూడ ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. ఖాదీ దుస్తులతో పాటు చేనేత దుస్తులు వాడకంలోకి రావాలన్నారు. విదేశి దుస్తులు వాడడం వల్ల మనదేశానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆర్థికంగా నష్టపోతామని తెలిపారు. కార్యక్రమంలో చేనేత జౌళిశాఖ సిబ్బంది అధికారులు పాల్ ్గన్నారు.




## శాస్త్రోక్తంగా మల్లన్న పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగసు ్ట07, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం మూలా నక్షత్రాన్ని పురస్కరించు కోని దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామి అమ్మవార్ల పల్లకీ ఉత్సవం కమనీయంగా సాగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో (సర్కారిసేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమం లో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకసా ్వములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత ్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచార పూజలు జరిపించబడ్డాయి.